**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:259 | సోమవారం ఏప్రిల్ 20, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అంతరిక్షంలో అస్సామీ నృత్యం..

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అమెరికాకు చెందిన ఓ వ్యోమగామి..



2లో..

## దేశంలో అత్యధికంగా మల్కాజిగిరిలో 37లక్షలు..

### లక్షద్వీప్‌లో 58వేల ఓటర్లు



ప్రస్తుతం లోక్‌సభ నియోజకవర్గాల ఓటర్లలో భారీ వ్యత్యాసం ఉందని, దీంతో అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాల ఎంపీలు ప్రజలకు సేవ చేయడంలో కష్టమవుతోందని అమిత్ షా ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. పేజి 2లో ▶

## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం



2లో..

## తితిదే అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.1.08 కోట్లు విరాళం



తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన వెలగపూడి విజయలక్ష్మి రూ. 1.08 కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తితిదే ఆదనపు ఈవో క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి శనివారం సాయంత్రం ఆమె అందజేశారు.

## అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలవ్వాలి: సీఎం చంద్రబాబు



- అన్నమయ్య జిల్లా మోడల్: నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు.
- ఆ జిల్లా కలెక్టర్‌ను ఈ ప్రాజెక్టుకు నోడల్ అధికారిగా నియమించారు.
- భూగర్భ జలాలు పెరగడం వల్ల బోర్ల ద్వారా నీటిని తోడేందుకు అయ్యే విద్యుత్ భారం తగ్గుతుందని, ఆ మిగిలిన నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించవచ్చని సీఎం వివరించారు.
- రాష్ట్రంలోని అన్ని ఆలయాల పుష్కరిణిలను 'జలధార' కింద నీటితో నింపాలని సూచించారు.
- ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని

అమరావతి: 'జలధార– జలహారతి' కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జలధార–జలహారతి పనులను అధికారులు సీఎంకు వివరించారు. జలధార ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా సీఎం నియమించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందన్నారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చని చెప్పారు." జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి. అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులు పర్యవేక్షించాలి. నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలి. జలధార–జలహారతిలో ప్రజలను భాగస్వాములను చేయాలి" అని సీఎం సూచించారు.

## పవన్ త్వరగా కోలుకోవాలి.. ప్రధాని మోదీ



- పవన్ కల్యాణ్ గారికి ఫోన్ చేసిన ప్రధాని మోదీ, ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు.
- పవన్ కల్యాణ్ గారు చాలా ధైర్యశాలి అని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు.
- ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూడా పోస్ట్ చేశారు.

దిల్లీ: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పవన్ చాలా ధైర్యశాలి అని, త్వరగా కోలుకుంటారని ఆకాంక్షించారు. పవన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు చేశారు. కొద్దినెలలుగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్.. శుక్రవారం అధికారులతో చర్చిస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. 2లో..


## 'సన్నిధి గొల్ల'

### వివాదం వార్తల్ని ఖండించిన తితిదే



2లో..

- 'సన్నిధి గొల్ల' వివాదంపై స్పష్టత: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో 'సన్నిధి గొల్ల' అనే వ్యవస్థే లేదని తితిదే స్పష్టం చేసింది. లేని పదవిని సృష్టించి, తొలి దర్శనానికి దూరం చేశారన్న వార్తలు కేవలం భక్తులను తప్పుదారి పట్టించడమేనని తెలిపింది.




## ఆ ఇద్దరి పేర్లు ఆమోదించాలని..

### గవర్నర్‌ను కలిసిన రేవంత్



- రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఏ సభలోనూ (అసెంబ్లీ లేదా కౌన్సిల్) సభ్యుడు కాకపోయినా ఒక వ్యక్తిని మంత్రిగా నియమించవచ్చు.
- అయితే, ఆ వ్యక్తి ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నికవ్వాలి.
- అజారుద్దీన్ గారు మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ ఏప్రిల్ 30 నాటికి ఆరు నెలలు పూర్తవుతాయి.

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరారు. ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. ఆరు నెలల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిశారు.

## లారీని ఢీకొన్న కారు.. తల్లి, కుమారుడి మృతి

అడ్డాకుల: మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో తల్లితో పాటు నాలుగేళ్ల కుమారుడు మృతి చెందాడు. మృతులను వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామస్థులుగా గుర్తించారు. యాదగిరిగుట్టకు వెళ్తుండగా ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సోమవారం ఏప్రిల్ 20, 2026


## దక్షిణాదికి ముందుంది ముప్పు!

కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. అన్నీ సాధించుకోగలిగిన మోదీ–షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. క్షవరం అయితే గానీ వివరం తెలియదు అని అంటారు. ఈ విషయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. వరుస విజయాల రుచి మరిగిన పార్టీలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు వేస్తుంటాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా? రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి పార్లమెంటులో తగిన బలం లేకపోయినా డీలిమిటేషన్ బిల్లుతో మహిళా రిజర్వేషన్ బిల్లును జోడించిన ఎన్డీయే ప్రభుత్వానికి శుక్రవారంనాడు లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు లోక్‌సభ, శాసనసభ సీట్లను 50 శాతం వరకు పెంచి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని మోదీ తలపోశారు. తన హయాంలోనే ఇవన్నీ జరుగుతాయని ప్రధానమంత్రి వివిధ సందర్భాలలో అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో వరుస విజయాలతో జోరు మీదున్న బీజేపీ, ఈ విషయంలోనూ విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులూ భావించారు. అయితే ఎక్కడో లెక్కలు తప్పాయి. ఆరంభంలోనే కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఉద్దేశాలు మంచివే అయినా వాటి సాధనకు ప్రతిపక్షాల సహకారం అవసరం అని గుర్తించి ఉంటే బీజేపీకి ఈ పరిస్థితి ఎదురై ఉండేది కాదేమో! కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. ప్రధాని మోదీ శక్తియుక్తులపై వారికి ఉన్న ధీమా వల్ల రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరమైన మద్దతును ఎలా సమకూర్చుకోబోతున్నారు? అని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా ప్రశ్నించలేదు. పేరుకు ఎన్డీయే కూటమి అయినా అక్కడ సమష్టి నిర్ణయాలకు తావు లేదు. విషయం ఏదైనా ప్రధాని మోదీ అనుకున్నదే జరుగుతోంది. దేశ రాజకీయాల్లోనే ఆయన ఇప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్నందున స్వపక్షం గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించే సాహసం చేయడంలేదు. డీలిమిటేషన్ బిల్లులో అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని పేర్కొనలేదు. జనాభా ప్రాతిపదికన అని మాత్రమే బిల్లులో ప్రస్తావించారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ప్రచారం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు. నిజానికి 50 శాతం సీట్లు పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. ఈ కారణంగా నిరసనలు సద్దుమణిగాయి. అయితే సభలో అవసరమైన మెజారిటీ లేనప్పుడు ఏకాభిప్రాయ సాధన ద్వారా బిల్లులకు ఆమోదం పొందడం ఆనవాయితీగా వస్తోంది. డీలిమిటేషన్‌కు రాజ్యాంగ సవరణ అవసరం అయినప్పుడు దానిపై అన్ని రాజకీయ పార్టీలనూ సంప్రదించి ఉండవలసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును దానికి జోడించడం ద్వారా మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి ఇండియా కూటమికి కల్పించవచ్చునని కేంద్ర పెద్దలు తలపోసి ఉంటారు. ఈ కారణంగానే ఏకపక్షంగా వ్యవహరించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. కారణం తెలియదు గానీ, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం కూడా జరగలేదు. భారతీయ జనతా పార్టీ ఎంపీలకు కూడా ఏం జరగబోతున్నదో తెలియలేదు. అంతా మోదీ––షాలు చూసుకుంటారని వారు భావించారు. రాజ్యాంగ సవరణ బిల్లులను ఏకాభిప్రాయంతో ఆమోదింపజేసుకోవాలి. లేని పక్షంలో సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సమకూర్చుకోవాలి. ఈ రెండూ జరగకపోవడం వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు కూడా వీగిపోయింది. ఇది కేంద్ర ప్రభుత్వానికి తొలి ఓటమి. ఇంకా చెప్పాలంటే ఇదొక అపశకునం. ఈ టర్మ్‌లోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు డీలిమిటేషన్ చేసి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఇప్పుడు ప్రశ్నార్థకం అయింది. ఈ పరిణామం ప్రతిపక్షాల విజయమా? అధికార కూటమి అపజయమా? అన్నది పక్కనపెడితే ప్రధాని మోదీ తలపోసిన మూడు అంశాలు వాంఛనీయమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. డీలిమిటేషన్ కోసం కూడా రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. సీట్ల సంఖ్య పెరగాలని కోరుకుంటున్నాయి. జమిలి ఎన్నికలు కూడా దేశానికి అవసరమే. ఇందులో ప్రధాని మోదీకి రాజకీయ స్వార్థం ఉందా? అంటే ఉండవచ్చు. ఏ రాజకీయ పార్టీ అయినా స్వీయ రాజకీయ ప్రయోజనాలను వద్దనుకోదు కదా? అయితే ఇప్పటివరకు అనుకున్నవి అన్నీ సాధించుకోగలిగిన మోదీ––షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. రాజకీయంగా ఇప్పటివరకు వారి పాచికలన్నీ పారాయి. రాజ్యసభలో తగిన సంఖ్యా బలం లేకపోయినా అనేక బిల్లులకు ఆమోదం పొందగలిగారు. ఇప్పుడు రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలోనే అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. స్వపక్షంలోనే కాకుండా భాగస్వామ్య పక్షాలలో కూడా వారిరువురి ప్రతిష్ఠకు ఇదొక మచ్చగా నిలుస్తుంది. ఇంతకూ ఈ పరిస్థితి ఎందుకు ఎదురైంది అని ప్రశ్నించుకుంటే, జాతీయ స్థాయిలో కూడా ఏకపక్ష నిర్ణయాలకు దారులు వేయడమే కారణం అని తెలుస్తోంది. రాజకీయ పార్టీలలో వ్యక్తి ఆరాధన పెరిగిపోతున్నది. వ్యక్తి ఆరాధన కారణంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత దుస్థితి దాపురించింది. సమష్టి నిర్ణయాలకు తావు లేకుండా, భిన్నాభిప్రాయాలను ప్రోత్సహించకుండా ఆ కుటుంబం అనుకున్నదే ఫైనల్ అన్నట్టుగా పార్టీ నడిచింది. ఫలితంగా కాంగ్రెస్ బలహీనపడుతూ వచ్చింది. భారతీయ జనతా పార్టీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండేది. సమష్టి నాయకత్వం ఉండేది. పార్టీని సరైన మార్గంలో నడిపించడం కోసం ఆరెస్సెస్ వంటి సంస్థలు ఉండనే ఉన్నాయి. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రాబల్యం పెరగడం

### 100 మంది అనాథలకు అన్నదానం చేసిన రాజారత్నం

**జనసముద్రంన్యూస్,మాచర్ల, ఏప్రిల్ 19;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా హార్మనీ హెల్ప్ ఫౌండేషన్ ద్వారా మాచర్ల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు చల్లా రాజారత్నం 100 మంది అనాథలకు అన్నదానం చేయటం జరిగింది.



చల్లా రాజారత్నం

## సైబర్ మోసాల భారీ నెట్‌వర్క్‌ను ఛేదించిన హైదరాబాద్ పోలీసులు

మొదటిపేజీ తరువాయి

నిందితుల్లో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మీడియేటర్లు ఉన్నారు. నేరగాళ్లతో కుమ్మక్కైన బ్యాంకు అధికారులు.. అక్రమంగా వారికి ఖాతాలు తెరిచి ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో 16 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. దర్యాప్తులో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించినట్లు గుర్తించారు. ఈ ఖాతాలకు దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 సైబర్ కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం రూ.150 కోట్ల మేర మోసాలు జరిగినట్లు పోలీసులు నిర్ధరించారు.

## చల్లని కబురు..

### హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

మొదటిపేజీ తరువాయి

దీంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్టీయూ, నిజాంపేట్, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల ప్రాంతాల్లో వడగళ్ల వాన కురుస్తోంది. మరోవైపు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. న్యూ బోయిన్‌పల్లి, లోతుకుంట, తిరుమలగిరి, బొల్లారం తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది.

## ‘సన్నిధి గొల్ల’

### వివాదం వార్తల్ని ఖండించిన తితిదే

మొదటిపేజీ తరువాయి

తిరుపతి: అప్పలాయగుంట ‘సన్నిధి గొల్ల’పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను తితిదే ఖండించింది. అవన్నీ అవాస్తవమని తేల్చి చెప్పింది. అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ‘ తొలి దర్శనానికి సన్నిధి గొల్ల దూరం’ అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో తితిదే స్పందించింది. ‘సన్నిధి గొల్ల’ అనే పదవే ఆ ఆలయంలో లేనప్పుడు, ఆ పేరుతో వార్తలు రావడం భక్తులను తప్పుదారి పట్టించడమే అవుతుందని తెలిపింది. వార్తల్లో ప్రస్తావించిన వెంకటేశ్ తితిదేకి చెందిన రెగ్యులర్ ఉద్యోగి కాదని, ఆయన శ్రీపద్మావతి హాస్పిటాలిటీ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ద్వారా తితిదే విభాగంలో కాంట్రాక్ట్ వర్కర్‌గా మాత్రమే పని చేస్తూ ఉండేవారని తెలిపింది. భక్తుల నుంచి అతడిపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో సదరు కాంట్రాక్టర్ అతడిని ఉద్యోగం నుంచి తొలగించారని తెలిపింది. ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో అతడిని పిలిచి, ఆరోపణలకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని మాత్రమే కోరినట్లు పేర్కొంది. ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు అతడిని నిర్బంధించారని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది.

## పవన్ త్వరగా కోలుకోవాలి.. ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు.

ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. “నా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు సమయం కేటాయించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు. నేను త్వరగా కోలుకోవాలన్న మీ ఆకాంక్ష.. నాకు గొప్ప బలాన్ని ఇస్తోంది. మీ నిరంతర మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను” అని పవన్ పేర్కొన్నారు.

## ‘చెన్నై సూపర్-6’.. నగరం కోసం డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో



చెన్నై: అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లపై హామీల వర్షం కురిపించిన అధికార డీఎంకే పార్టీ.. తాజాగా చెన్నై వాసుల మనసులూ గెలుచుకునేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించింది. ‘చెన్నై సూపర్–6’ పేరిట నగర ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలు తీసుకొచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఆదివారం ఆవిష్కరించారు. నగరవాసుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

చెన్నై సూపర్–6లో ఆరు అంశాలను డీఎంకే ప్రస్తావించింది. నగరంలో సౌకర్యాలు మెరుగుపరచడం, వెయ్యి మినీ బస్సులు, ఏఐ సాయంతో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయం తగ్గించడం వంటివి ఇందులో ఉన్నాయి. నీటి కాలువలు, కీలక రహదారి ప్రాజెక్టులు పూర్తి చేయడం, రహదారుల వెంబడి చెట్ల పెంపకం, ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన వంటి హామీలు ఇచ్చింది. మెట్రో రైలు విస్తరణ, వీధి కుక్కల నియంత్రణ, వెటర్నరీ డాక్టర్ల సంఖ్యను మూడింతలు చేయడం, క్షేత్రస్థాయి సిబ్బంది పెంచడం వంటివీ జోడించింది. యువతను ఆకట్టుకోవడానికి రూ.10వేల కోట్ల టెక్నాలజీ హబ్ ఏర్పాటు వంటి హామీలు గుప్పించింది.

ఎందుకు కీలకం?

తమిళనాడులో ఎన్నికలు ఒక ఎత్తైతే రాజధాని చెన్నైలో పోరు మరో ఎత్తు. ఇక్కడ పట్టు సాధిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సులువని రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. అందుకే అన్ని పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకురావడం గమనార్హం. గ్రేటర్ చెన్నై పరిధిలోని 22 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో డీఎంకే ఏకంగా 20 స్థానాల్లో పోటీ చేస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మరో ముగ్గురు ఇందులో ఉన్నారు. ఎన్డీయేలో అన్నాడీఎంకే 18 చోట్ల బరిలోకి దిగగా.. టీవీకే అధినేత విజయ్ ఇక్కడ పోటీ చేస్తుండటంతో పాటు పలుచోట్ల అభ్యర్థులను బరిలో ఉంచింది. ఏప్రిల్

# అంతరిక్షంలో అస్సామీ నృత్యం..

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (×రూ)లో అమెరికాకు చెందిన ఓ వ్యోమగామి.. అస్సామీ జానపద నృత్యం ‘బిహు’ను ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్న ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. అస్సామీ నూతన సంవత్సరానికి గుర్తుగా రాష్ట్రం ‘రంగాలి బిహు’ చేసుకుంటున్న వేళ ఇది ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికన్ వ్యోమగామి మైక్ ఫింక్ సతీమణి రెనితా సైకియా అస్సామీ మూలాలు కలిగిన మహిళ. ఫింక్ తన మెడలో అస్సాం సంస్కృతికి ప్రతీక అయిన ‘గమోసా’ (స్కార్ఫ్) ధరించి.. ఐఎస్ఎస్‌లో బిహు నృత్యం చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. దీన్ని అస్సాం సీఎం హిమంత పోస్ట్ చేస్తూ.. “అస్సామీ సంస్కృతిపై ప్రత్యేక ఆదరణ చూపిన వ్యోమగామి మైక్ ఫింక్‌కు ధన్యవాదాలు. ‘బిహు బినందియా’ సందర్భంగా ఈ నృత్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించిన అనంతరం దీనికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది” అని పేర్కొన్నారు.

2023 ఏప్రిల్‌లో గువాహటిలో దాదాపు 10 వేల మంది కళాకారులు కలిసి ప్రదర్శించిన బిహు నృత్య కార్యక్రమమే ‘బిహు బినందియా’. దీనిని ప్రధాని మోదీ స్వయంగా వీక్షించారు. అయితే, మైక్ ఫింక్ డ్యాన్స్ వీడియో ఇప్పటిది కాదని తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో లేరు. ముఖ్యమంత్రి హిమంత ఈ వీడియోను పోస్ట్ చేయడంతో వార్తల్లో నిలిచింది.

## దేశంలో అత్యధికంగా మల్కాజిగిరిలో 37లక్షలు..

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గాన్ని ప్రస్తావించారు. 131వ రాజ్యాంగ సవరణ తదితర బిల్లులపై చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్యను హేతుబద్ధీకరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల నాటికి అత్యధిక, అత్యల్ప ఓటర్లు ఉన్న పార్లమెంటరీ స్థానాలను పరిశీలిస్తే..

ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా ఐదు లోక్‌సభ స్థానాల్లో ఓటర్ల సంఖ్య 20లక్షలకుపైగా ఉంది. రెండు స్థానాల్లో ఏకంగా 30లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు.

తెలంగాణలోని మల్కాజిగిరి పార్లమెంటరీ స్థానం పరిధిలో 37.80లక్షల మంది ఓటర్లు ఉన్నారు. దేశంలోనే ఇది అత్యధికం. కర్ణాటకలోని బెంగళూరు నార్త్ నియోజకవర్గంలో 32.15లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ స్థానంలో 29.48 లక్షలు, యూపీలోని గౌతమ్‌బుద్ధ నగర్‌లో 26.82లక్షలు, వెస్ట్‌దిల్లీ స్థానంలో 25.92లక్షల మంది ఓటర్లున్నారు.

కొన్ని పార్లమెంటరీ నియోజకవర్గాల్లో అత్యల్పంగా ఓటర్లు ఉన్నారు. ఈ జాబితాలో లక్షద్వీప్ తొలిస్థానంలో ఉంది. ఇక్కడ కేవలం 58వేల మంది ఓటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. దమన్ దీవ్‌లో 1.34లక్షల ఓటర్లు, లదాఖ్‌లో 1.9లక్షలు, దాద్రా నగర్ హవేలీ 2.83లక్షలు, అండమాన్ నికోబార్ దీవుల్లో 3.15లక్షలు మంది ఓటర్లు ఉన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ా×=) ప్రక్రియ అనంతరం ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య కొంత మారే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఈ నెల 20న సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భువనేశ్వరి అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఇచ్చారు. ఈ విరాళంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనం అందించనున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లు.. లక్షలాది పేదల కడుపు నింపుతున్నాయన్నారు. రూ.5కే పరిశుభ్ర వాతావరణంలో పేదలకు భోజనం పెడుతున్నట్లు చెప్పారు.

## ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ నౌకలకోసం వేట: అమెరికా వ్యూహం

హర్మూజ్ జలసంధి వద్ద కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్‌ను లొంగదీసుకొనేందుకు అమెరికా మరో వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్‌కు సంబంధించిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలనే వ్యూహంపై కసరత్తు చేస్తోంది. ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా.. దాని జలరవాణా వ్యవస్థను కూడా దెబ్బతీయాలని భావిస్తోంది. ఇరాన్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసే నౌకలు.. ఇరాన్ చమురును తరలించే ట్యాంకర్లు అమెరికా రాడార్లలోకి రానున్నాయి. దీంతో ఉద్రిక్తతలు పశ్చిమాసియాను దాటి ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉంది. ఇరాన్ నౌకలు నిన్న నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో ఈ ప్రతిపాదనలు బయటకు రావడం విశేషం. పశ్చిమాసియాకు దూరంగా ఉన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని అమెరికా మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యూహం ఇరాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి పెంచుతుందని అమెరికా అంచనా వేస్తోంది. హర్మూజ్‌లో ఇప్పటి వరకు అమెరికా 23 నౌకలను అడ్డుకొంది. వీటిల్లో ఆయుధాలు లేదా చమురు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 16 లక్షల బ్యారెళ్ల చమురును విక్రయిస్తోంది. వీటిల్లో అత్యధికంగా చిన్న రిఫైనరీల ద్వారా విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ నౌకలు, కంపెనీలు, వ్యక్తులపై కొత్త ఆంక్షలను కూడా అమల్లోకి తీసుకొచ్చారు.




## అమెరికాలో కాల్పులు.. 8 మంది పిల్లలు మృతి

అమెరికాలోని లూసియానాలో ఓ రద్దీ ప్రదేశంలో సాయుధుడు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది పిల్లలు మృతి చెందారు. మృతుల వయసు ఒకటి నుంచి 14 ఏళ్ల మధ్య ఉంటుందని ష్రీవ్‌పాట్ అధికారులు వెల్లడించారు. దాడుల అనంతరం నిందితుడు ఓ కారును తస్కరించి పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంబడించిన పోలీసులు అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కాల్పులు జరపగా నిందితుడు చనిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాల్పులకు గురైన వారిలో కొందరు నిందితుడికి బంధువులని పోలీసులు భావిస్తున్నారు.

అయోవా వర్సిటీ సమీపంలో కాల్పులు..

మరోవైపు అయోవా యూనివర్సిటీ సమీపంలో కాల్పులు కలకలం సృష్టించాయి. ఆదివారం తెల్లవారుజామున స్థానికంగా విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు కాల్పులు జరపగా.. ముగ్గురు విద్యార్థులు గాయపడినట్లు తెలిసింది. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# ఆలయ అభివృద్ధికి కృషి

## తన వంతు కృషి గడ్డమనుగు రవికుమార్



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**జీలుగుమిల్లి ,ఏప్రిల్ 19;**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఆలయ కమిటీ మెంబర్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి గడ్డ మణుగు రవికుమార్ ఆదివారం జీలుగుమిల్లిలో ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి అహిర్నిశలు కృషి చేసినందుకు గాను అధిష్టానం గుర్తించి ఈ పదవి దక్కబెట్టిందని తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తోపాటు పోలవరం నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో జనసేన పార్టీ గుర్తింపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలలో కూడా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడినట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ ఆవిర్భావ నుండి తన వంతు పార్టీ కోసం పనిచేసినట్లు తెలిపారు. అందుకు ప్రతిఫలంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి చినబాబు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి లకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోనే ఉన్న నాయకులకు కార్యకర్తలకు నాకు సహకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ తరపున ఏ పదవి ఇచ్చిన గానే దానికి తగినంత న్యాయం చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# జాతీయ టిడిపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముళ్ళపూడి బాపిరాజుకి శుభాకాంక్షలు తెలిపిన తిమ్మాపురం పార్టీ నాయకులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 19 ద్వారకాతిరుమల.**
జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన మాజీ జెడ్పిటిసి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుని ఆదివారం నల్లజర్ల ఆయన నివాసంలో తిమ్మాపురం తెలుగుదేశం పార్టీ నాయకులందరూ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శాలువా కప్పి సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పదవి దక్కడంపై గోపాలపురం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం తెలుగుదేశం పార్టి నాయకులు షేక్ బాషా , ఘంటా అచ్యూత రామయ్య , వాసిరెడ్డి రామకృష్ణ , వాసిరెడ్డి ప్రవీణ్ కుమార్ , కావిటి దుర్గారావు , వాసిరెడ్డి సునీల్ , వాసిరెడ్డి రాజారావు , సాయిన బుజ్జీ , పొనుకుమాటి శ్రీ సంధ్య ,కొత్తపల్లి సుబ్బారావు తదితరులున్నారు.

# కొత్త పెన్షన్‌లపై ఎమ్మిగనూరు వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ రాజు ఆగ్రహం

**జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 19**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అయిన కూడా కొత్త వృద్ధాప్య , వితంతు, వికలాంగుల పింఛన్లు అందుబాటులోకి రాకపోవడం సామాన్య ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. అర్హులైన అభ్యర్థులు కొత్త పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని నాధుడు కరువయ్యాడు. కొత్త పింఛన్లు పొందడం అనేది అర్హులైన సామాన్యులకు ప్రాథమిక హక్కు .. అలాంటి హక్కును కూటమి ప్రభుత్వం కళారస్తూ, నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తుంది అని అధికార పార్టీపై మండిపడ్డ వైఎస్సార్సీపి ఎమ్మిగనూరు పట్టణ యువజన వీభాగపు అధ్యక్షుడు వాల్మీకి రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమంకోసం తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతువులు,వృద్ధులు ,వికలాంగులు ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు..అలాగే నిరుద్యోగ భృతి సంవత్సరానికి 36000 , చొప్పున



రెండు సంవత్సరాలుకు కాను 72000 చొప్పున అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18000 , మరియు రెండు సంవత్సరాలు గాను 36000 ఇవ్వకుండా మహిళలను ప్రభుత్వం మోసం చేయడమే అని అన్నారు.అలాగే వాలంటరీ వ్యవస్థను కూడా జీతాలు పెంపు చేస్తాము అని చెప్పి ఏకంగా వాలంటరీ వ్యవస్థనే లేకుండా చేశారు.ఈ వాలంటరీ వ్యవస్థ విషయంపై కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టకోలేదు అని మండిపడ్డారు. పింఛన్లు, నిరుద్యగభృతి, వాలంటరీ వ్యవస్థ సమస్యలు అన్నీ కలిపి ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి అని పేర్కొన్నారు .సూపర్ 6 పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలును అమలు చేయకుండా ఉన్న పెన్షన్ దారులను తగ్గించడం అనేది పూర్తిగా ప్రజా వ్యతిరేకపు నిర్ణయం అని వాల్మీకి రాజు మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సదరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ ను వ్యక్తం చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలంఅయితే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పేదల హక్కులపై ఎలాంటి రాజీఉండదు హామీలు అమలు చేయాల్సిందే అని ఎమ్మిగనూరు వైయస్సార్సీపి యూత్ ప్రెసిడెంట్ రాజు స్పష్టం చేశారు...

# తాగు నీటి కోసం తపిస్తున్న గిరిజన తండావాసులు.....





**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 19 (జనసముద్రం న్యూస్):-**
మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం పరిధిలోని కూడి చెరువు గిరిజన తాండవాసులు తాగునీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. సమస్య రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతోంది. గుక్కెడు నీటి కోసం తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో తండా చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారని, ఆ నీరు సరిపోక వ్యవసాయ బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని వాసులు తెలిపారు. గ్రామపంచాయతీ వద్ద రూ.16 లక్షల నిధులు ఉన్నప్పటికీ తండాకు ఒక బోరు వేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా సర్పంచ్ మోహన్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత 15 ఏళ్లుగా తండాలో ఒక్క బోరు కూడా" వేయలేదని వాపోయారు. గ్రామ సభలో వార్డ్ మెంబర్లు తండాకు బోరు వేయాలనీ తీర్మానం చేసినప్పటికీ, "ఒక్క తండాకు వేస్తే మరెక్కడైనా డిమాండ్ వస్తుంది" అనే కారణంతో సర్పంచ్ నిరాకరించినట్లు తెలిపారు. మెంబర్ల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గ్రామపంచాయతీ సెక్రటరీని తండా వాసులు కోరారు. తాగునీరు, స్ట్రీట్ లైట్లు వంటి ప్రాథమిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.

# హన్మకొండ జిల్లా ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 19(జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్‌ను ఉపసర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ ఎన్నికల సమావేశం ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మామిడి కవిత ఆధ్వర్యంలో నిర్వహించబడింది.సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మామిడి కవితా మాట్లాడుతూ, హన్మకొండ జిల్లా ఉపసర్పంచుల కమిటీ అధ్యక్షుడిగా అంబాలా అనిల్ కుమార్‌ను




ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం అంబాలా అనిల్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈబాధ్యతను అప్పగించిన ఉపసర్పంచుల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనను గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్న వల్భపూర్ గ్రామ ప్రజలకు, వార్డ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనిల్ తండ్రి గతంలో వల్భాపూర్ గ్రామసర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు సేవలు అందించారని, అదే మార్గంలో తాను కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో వార్డ్ సభ్యునిగా గెలిచి, ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు.జిల్లా ఉపసర్పంచుల అధ్యక్ష పదవిని తనపై నమ్మకం ఉంచి అప్పగించినందుకు మరోసారి సంఘం నాయకులకు, గ్రామ ప్రజలకు అంబాలా అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ జాగృతి రాజకీయ పోరాట ప్రకటన పోస్టర్ ఆవిష్కరణ

**మల్కాజిగిరి19 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్):**
మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో జరగనున్న తెలంగాణ ప్రజల గొంతుకగా అవతరించే రాజకీయ పోరాట ప్రకటన సభ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరణ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు పాల్గొని సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ హక్కుల సాధన, ప్రజా సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత కోసం కవిత నిరంతరం పోరాడుతున్నారని నాయకులు పేర్కొన్నారు.

ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు అద్వయ కన్వెన్షన్, ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నంబర్ 6, మునీరాబాద్, మెడ్చల్, హైదరాబాద్ లో జరగనున్న ఈ మహాసభకు మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే. ప్రశాంత్ చారి
ఇన్‌చార్జ్, ఈగ సంతోష్, లలితా యాదవ్, భవాని వేముల, సంధ్యా రెడ్డి, నవీన్ యాదవ్, రజిత , సాయి, సందీప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 21/04 సమ్మె విజయవంతం చేయండి

**జనసముద్రం న్యూస్, ఎం వి పి కాలనీ,విశాఖపట్నం,20ఏప్రిల్,**
జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 21 తేదీ మంగళవారం ఉదయం నుంచి డ్యూటీలు బంద్ చేసి సమ్మె చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు ప్రకారం జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు చినగంట్యాడ ఆఫీస్ వద్ద జోన్ బాధ్యులు కార్యదర్శి గొలగాని అప్పారావు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల రిటైర్మెంట్ డెత్ పోస్టు భర్తీ చెయ్యాలని, అప్కోస్ వర్కర్స్ మార్చి నెల జీతాలు కోసం, అలాగే క్లాప్ ఆటో డ్రైవర్స్ ఈపీఎఫ్ కట్టాలని, క్లాప్ ఆటో లోడర్స్ మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని, డైలీ వేజ్ కార్మికులకు, లాంగ్ ఆబ్సెంట్ కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలని, జివిఎంసి



కమిషనర్ అధికారుల సమక్షంలో ఒప్పందం అంశాలు అమలు చేయాలని తదితర డిమాండ్లు పరిష్కారంకోసం సమ్మె చెయ్యటం తప్పలేదు అని అన్నారు. నక్క నాగరాజు అధ్యక్షుత జరిగిన ఈ సమావేశం లో గొల్ల రాము, మీనాక్షి, చిన్నమ్మలు, మంగ, సూరమ్మ, సత్యవతి, కుమారి, విజయ్, చిన్న రావు సూరిబాబు, అప్పన్న, బలరాం, ఈశ్వరరావు, ఎన్ రాజు, పెంటారావు, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:**
కుల గణన రిపోర్టును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతం చేయడం తీన్మార్ మల్లన్న చేసిన సుదీర్ఘ పోరాట విజయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా తాండూరు మండలం



విభాగం కొనియాడింది. ఆదివారం తాండూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లన్న చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల అధ్యక్షులు వాసాల అనిల్ మాట్లాడుతూ.. గత రెండున్నర ఏళ్లుగా శాసన మండలిలో , మార్నింగ్ న్యూస్ వేదికగా తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడి వల్లే నేడు నివేదిక ప్రజల ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి మల్లన్న సాధించిన ఈ విజయం చారిత్రాత్మకమని, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై ఇలాగే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వాసాల అనిల్, మండలం ప్రధాన కార్యదర్శి బుద్ధార్థి స్వామి, మండలం సోషల్ మీడియా చాపిడి ప్రశాంత్, మండల నాయకులు బాణాల రాజు, మల్యాల రాకేష్, నాయకులు తదితరు

# టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియామకం పట్లహర్షం





ఒంటిమిట్ట ఏప్రిల్ 18 టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచలన నిర్ణయం తీసుకున్నారు. యువ నేత మంత్రి వారా లోకేష్ కు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడంపై ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకుడు నల్లగొండ సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఏపీ టీడీపీ అధ్యక్షునిగా పల్ల శ్రీనివాస్ కు మరోసారి అవకాశం కల్పించారు సీనియర్లకు గౌరవిస్తూనే కొత్తవారికి అవకాశాలు కల్పిస్తున్నారని సామాజిక సమీకరణాలు పనితీరు ఆధారంగా జాతీయ రాష్ట్ర కమిటీలతో పాటు పార్టీలో అత్యంత కీలకమైన పొలిట్ బ్యూరోను సీఎం చంద్రబాబు నాయుడు నియమించారు.

# స్వామి వివేకానంద నందనవనములో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 19;**
శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి స్వామి వివేకానందా నందనవనములో నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. స్వామి వివేకానందన నందన వనము లోని పిచ్చి చెట్లు , కంపచెట్లు , కలుపు మొక్కలు ఉన్న విషయం గుర్తించిన మెట్టు గోవిందరెడ్డి వెంటనే స్పందించి తమ సభ్యులతో కలిసి ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాలో భాగంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈరోజు స్వామి వివేకానంద నందనవనములో నిర్వహించారు. పిచ్చి చెట్లను, కంపచెట్లను తొలగించి మొక్కలకు పాదులు చేసి మొక్కలన్నిటికీ సపోర్టు పెట్టి నీట్ గా కట్ చేసి శుభ్రపరచినట్లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో





మానవసేవయే, మాధవసేవ సంకల్పంతో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో, గౌరవనీయులు పూజ్యులు, పెద్దలు మన ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ గారి యొక్క స్ఫూర్తితో మరియు గౌరవనీయులు పూజ్యులు పెద్దలు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క స్ఫూర్తితో ఈ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఆదివారము ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. మహానుభావులు కన్న కలలు నెరవేరాలంటే ముఖ్యంగా నవభారత నిర్మాణం జరగాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్వర్ణాంధ్ర ,స్వచ్ఛంద కార్యక్రమంలోపాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కండ్లకుంట అంగన్వాడీ టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి , సుందరమ్మ మారుతి ,శ్రీనివాసరావు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# 26 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు.

### 30న స్వామివారి తిరుకల్యాణం. మే 1న రథోత్సవం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు, ఏప్రిల్ 28 నుంచి మే నెల 3 వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వి. త్రినాథరావు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన చిన్న వెంకన్న ఆలయం నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. భక్తులు తగినట్లుగా ఆలయ దిన దినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం అనుసరించి దీక్షతో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా రెండుసార్లు ఇక్కడ జరగటం సాంప్రదాయంగా వస్తుంది.

### ద్వారకాతిరుమల క్షేత్ర మహాత్మ్యము

ద్వారకార్యాంత్రి పద్మాయ శుభద్వారాయితాంధ్రుయే! శ్రీ శాయ జగదీశాయ వేంకటేశాయ మంగళం శేషాకృతిగల పర్వతమండలి, పుట్టలో పాదములు గలవాడు శ్రీ ద్వారక మహర్షిచే పూజింపబడిన పాదపద్మములు కలవాడు. శ్రీదేవి భూదేవి నీలాదేవులతో కూడివున్నవాడు, గోవిందుడు, ఆశ్రితుల పాపములను పారించువాడు, త్రివిధతాపములను పోగొట్టువాడు, భక్తులకు వరములు ఇచ్చువాడు. లేదా చిరునవ్వు లొలుకు ముఖముగలవాడు సర్వవ్యాపకుడు ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి సమస్కరించుచున్నాను." పుణ్యభూమి యగు భరత ఖండంబునందు హిందువుల దివ్యస్థలములలో "ద్వారకాతిరుమల క్షేత్రము" పురాతనమై, పురాణ ప్రసిద్ధమై వెలసియున్నది. ఇయ్యది స్వయం వ్యక్త స్థలము. ఈ క్షేత్రము పూర్వము వేంగిరాజులచే పరిపాలించబడిన ఆంధ్రదేశములోని పవిత్ర గౌతమీ-కృష్ణవేణి పుణ్యనదుల మధ్య భాగమున శేషాకారము కలిగిన, రమణీయమైన కొండపై నున్నది. నిత్యము వేలకొలది యాత్రీకుల నాకర్షించుచున్న ఈ పుణ్యక్షేత్రము శేషాకృతి గల పర్వతము ఆదిశేషుని అవతారమనియు, భక్త సులభుడగు శ్రీమహావిష్ణువు "శ్రీ వేంకటేశ్వరస్వామి" అను పేరుతో మానవులను తరింపజేయుటకై అర్చారూపమున ఈ కొండపై కృత యుగము నందావిర్భవించెననియు పురాణములు వక్కాణించుచున్నవి. కలియుగములో అవతరించిన పుణ్య స్థలము 'పెద్ద తిరుపతి' యని ప్రసిద్ధి కెక్కుటచే ఈ క్షేత్రము "చిన్న తిరుపతి" యనియు, కలియుగములో ద్వారకుడను మహర్షి యిచ్చట తపస్సు చేయగా, ఆ తపస్సునకు మెచ్చి మహావిష్ణువు తన పాదములను ద్వారక మహర్షికిచ్చుటచే "ద్వారకాతిరుములు" అనియు పేర్లు వచ్చినవి. ఇట్టి యీ పురాతన క్షేత్రము హిందూమత సంప్రదాయములకాదర్శమై, సేవించుకొనువారి నాపత్తుల నుండి కాపాడుచు, కోర్కెలను దీర్చుకల్పవృక్షమై వెలుగొందుచున్నది. ఈ స్వామివారికి తమ మ్రొక్కుబడులను చెల్లించి, కష్ట వరం



వరలను దాటి సౌఖ్యముల నొందిన వారెందరో ప్రత్యక్షసాక్షులు గలరు. త్రేతాయుగములో ఈ క్షేత్రమును శ్రీరామచంద్రుని పితామహుడైన అజమహారాజు, తండ్రియైన దశరథమహారాజు, స్వయముగా శ్రీరామచంద్రుడు వారి కాలములందు సేవించుకొనిరని పురాణములు ఘోషించుచున్నవి. ఇచ్చట స్వయంవ్యక్తుడయిన శ్రీనివాసమూర్తి పాదములు వల్మీకములో నున్న. ద్వారకునిచే పూజించబడుచుండుటచే క్షేత్రమున స్వామిని సేవించుకొను భక్తులకు పాదపూజ లభించుటకై సర్వాంగ సంపూర్ణమగు శిలావిగ్రహమును మహర్షులు శ్రీ వైఖానసాగమ శాస్త్రానుసారముగా స్వయం వ్యక్తమగు ధృవమూర్తికి వెనుకభాగమున ప్రతిష్ఠించిరి. ఇట్లు ఒకే విమాన శిఖరము నందు ఇద్దరు ధృవమూర్తులు ఉండుట ఈ క్షేత్రమునకు ప్రత్యేకత అయి ఉన్నది. అంతేగాక ఇచ్చట స్వామి వారు దక్షిణాభిముఖులై ఉండుట కూడా మరియొక విశేషమైయున్నది. తను మ్రొక్కుబడులను తీర్చుకొనుటకు పెద్ద తిరుపతి పోవాలని భక్తులు ఈ ద్వారకాతిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించి, తమ మ్రొక్కుబడులను ఇచ్చటనే తీర్చుకొనుచుండుట కూడా సంప్రదాయ సిద్ధమైనది. ఇచ్చట ధృవమూర్తులు తిరు కళ్యాణ మహోత్సవములు ఏడాదికి రెండుసార్లు జరుపబడుచున్నవి. ఈ స్వామి వారి సన్నిధికి కుడివైపు అలివేలు మంగతాయారు, అండాళ్ అమ్మవార్ల ఆలయములు తూర్పు ముఖముగా విలసిల్లియున్నది. ధ్వజస్తంభము వద్ద స్వామి వారికి కలదు. ఎదురుగా "భక్తాంజనేయ-గరుడాళ్వారుల" సన్నిధి ఆలయమునకు చుట్టూ పన్నిద్దరు ఆళ్వారులకు వేరు వేరుగా సన్నిధులున్నవి. మైలవరం జమీందారులు సూదానేని వంశీయులు వంశపారంపర్య ధర్మకర్తృత్వము వహిస్తూ ఈ దేవాలయ నిత్యోత్సవ, వారోత్సవ పక్షోత్సవ మాసోత్సవ, అయనోత్సవ కళ్యాణోత్సవ, పవిత్రోత్సవాది అనేక ఉత్సవ కార్యక్రమములు శ్రీ వైఖాన సాగమానుసారము జరిపించుచూ ఆలయ శోభను, సర్వతోముఖాభివృద్ధిగా పెంపొందింప చేయుచున్నారు. ప్రస్తుతము దేవాలయము అభివృద్ధి పూర్తిగా శ్రీ రాజా సూరానేని వెంకట సుధాకరరావు బహద్దూర్ జమీందార్ వారు ఫౌండర్ ఫ్యామిలీ మెంబరు, ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా వ్యవహరించుచూ అనేక సేవలు చేయుచూ వారి పాలనలో అనగా 1989 నుండి క్షేత్రమునకు అభివృద్ధి చెంది సంవత్సరం 100 కోట్ల నిర్మాణ పనులు చేయుట జరుగుచున్నవి. రూపాయల ఆదాయముతో భక్తుల సౌకర్యమే ముఖ్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమములు, రాష్ట్రములో ప్రముఖ దేవాలయముగా ప్రసిద్ధి చెందినది.

### ఉత్సవాలు .



26న ఆదివారం ఉదయం 9:30 గంటలకు శ్రీవారిని పెండ్లి కుమారునిగా అమ్మవారిని పెళ్లి కుమార్తె చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం పడతారు. రాత్రి 7 గంటల నుంచి గజవాహనం శ్రీవారి తీరు వీధి సేవ నిర్వహిస్తారు.

27 న సోమవారం రాత్రి 7 గంటల నుంచి అంకురార్పణ, రిత్విగ్వరణ, అనంతరం బ్రహ్మోత్సవాలు దీక్షను లక్షలకు సర్వాది దేవతలను ఆహ్వానించే క్రమంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు హంస వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ నిర్వహిస్తారు.

28న మంగళవారం ఉదయం 7:00 గంటలకు సూర్య ప్రభ వాహనంపై

రాత్రి 7:00గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై శ్రీ వారు తిరువిధి సేవ నిర్వహిస్తారు.

29న బుధవారం ఉదయం 7:00 గంటలకు హనుమద్వాహనం పై స్వామివారి తిరువీధి సేవ రాత్రి 7:00 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం అనంతరం వెండి శేష వాహనంపై తిరు వీధి సేవ నిర్వహిస్తారు.

30న గురువారం ఉదయం 7:00 గంటలకు సింహ వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ అ బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన రాత్రి 8:00 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రాత్రి వెండి శేషవాహనంపై శ్రీవారి తిరువీధి సేవ నిర్వహిస్తారు.

మే నెల 1న రాత్రి 8:00 గంటలకు రథోత్సవాన్ని నిర్వహిస్తారు.

2న ఉదయం 10:30 గంటలకు చక్రస్నానం రాత్రి 9 :00 గంటలకు ధ్వజా వరోహణం, అనంతరం అశ్వ వాహనంపై తిరువీధి సేవ నిర్వహిస్తారు.

3న ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం అశ్వ వాహనంపై తిరువీధి సేవ నిర్వహిస్తారు.

అలాగే రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీ పుష్పయాగం పవళింపుసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాల ముగుస్తాయి. ఏప్రిల్ 26న తేదీ నుంచి మే నెల 3న వరకు శ్రీ స్వామివారి వైశాఖ మాస తిరు కల్యాణ మహోత్సవములు నిర్వహించు కారణంగా స్వామివారి నిత్యార్థిత కళ్యాణములు మరియు ఆర్జిత సేవలు జరుపబడవు కావున భక్తులు గమనించగలరు. భక్తులు తరలిరావాలి శ్రీవారి బ్రహ్మోత్సవాలు భారీ ఏర్పాట్లు చేస్తున్నాం ఉత్సవాల్లో పాల్గొనే సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తాం. 8 రోజులు పాటు జరిగే ఈ సంఖ్యలో తరలిరావాలని శ్రీవారి దేవస్థానం ఈవో వి. త్రినాథరావు తెలిపారు. ఉత్సవాలను వీక్షించేందుకు భక్తులు అధిక ముఖ్య గమనిక 26 నుంచి 3 వరకు ఆలయంలో నిత్యార్థిత కళ్యాణాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నాం. భక్తులు గమనించగలరు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా..

### విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 19;**

ప్రజా నాయకుడు, మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు

డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం మాచర్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 30 మంది తల్లిదండ్రులు లేని పేద విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తి మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు జోడెద్దుల్లాగా పరుగులు పెట్టిస్తున్న నాయకుడు, నిత్యం





ప్రజల్లో ఉంటూ ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పదంలో నడిపిస్తూ పేద విద్యార్థులకు అండగా ఉంటూ చొరవ చూపుతున్న మనసున్న గొప్ప నాయకుడు, మాచర్ల నియోజకవర్గంలోని ప్రజలకు ధైర్యాన్ని స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించిన వ్యక్తి మాచర్ల శాసనసభ్యుల జూలకంటి బ్రహ్మానందరెడ్డి అని అన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేయటం, బాణాసంచా కాల్చటం లాంటి ఆర్భాటాలు కాకుండా సంబరాలు కన్నా సామాజిక కార్యక్రమాల మిన్న అని పిలుపుమేరకు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు

చేయటం సంతోషంగా ఉందని ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఆయనకు ప్రసాదించాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్కూల్లో తల్లిదండ్రులేని పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసినందుకు ప్రసాద్ కు, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్కూలు విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ముక్తకంఠంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఈటి మరియు స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ చిత్రపటాల దహనం ఘటనపై చర్యలు తీసుకోవాలి: కాంగ్రెస్ వినతి

**మార్కాపురం ఏప్రిల్ 19 (జన సముద్రం న్యూస్)**

పట్టణంలోని గడియారం స్తంభం వద్ద రాహుల్ గాంధీ చిత్రపటాలను దహనం చేసి అవమానించిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు వినతిపత్రం అందజేశారు. 17న లోక్‌సభలో బీజేపీ ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోవడంతో నిరాశకు గురైన బీజేపీ నాయకులు 18-04-2026న ఈ ఘటనకు పాల్పడ్డారని ఆరోపించారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఛైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, ఈ ఘటన కాంగ్రెస్ కార్యకర్తల భావోద్వేగాలను



దెబ్బతీసిందని పేర్కొన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పాలనలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించగా, ప్రస్తుతం బీజేపీ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతోనే ఈ విధమైన చర్యలకు




పాల్పడ్డారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, అధికారంలోకి వస్తేనే దేశానికి మేలు జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షేక్ రెహనాబాను, సయ్యద్ ఇమ్రాన్, షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం వలి, నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 19;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి మరియు ఎస్విఆర్ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి 100 మందికి పైగా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వచ్చి వారి యొక్క ఆరోగ్య స్థితి పట్ల అవగాహన పొందారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ వైద్య కేంద్రమైన శ్రీధరీయం ఆయుర్వేదిక్ పంచకర్మ వారి వైద్యులు డాక్టర్ దిలీపన్ మరియు వారి సిబ్బంది పాల్గొని, ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వారికి విలువైన సూచనలను సలహాలను అందించారు.

ఈ ఉచిత వైద్యశిబిరం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, డైరెక్టర్స్ సుబ్బారావు, శ్రీనివాసరావు



మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ ఉచిత వైద్య శిబిరము ప్రతినెల నిర్వహించబడుతుందని, ఈ ఉచిత వైద్య శిబిరమును మాచర్ల మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని మేనేజర్ హుస్సేన్ తెలియజేయడం జరిగిందని మాచర్ల కృష్ణవేణి జూనియర్ కళాశాల,ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల నిర్వాహకులు తెలిపారు.

# నారా చంద్రబాబు నాయుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 19;**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పుట్టినరోజు సందర్భంగా మాజీ జయభారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ అభివృద్ధి ప్రధాత, దార్శనికుడు అయిన చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని,ఆ భగవంతుని ఆశిస్సులు ఎల్లప్పుడు ఆయనపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



# అంకమరావు ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 19;**

మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత, పల్నాటి పులి, జూలకంటి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో వెల్దుర్తి మండల టిడిపి సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేకు ను కట్ చేసి ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు, తూము పుల్లయ్య, బాలబోయిన చంద్రరావు పలువురు టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటావరం గ్రామ రైతులు గమనిక : నేడే గ్రామసభ

**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 19/ జనసముద్రం న్యూస్ :**

మండలంలోని కాటావరం గ్రామంలో భూముల రీ-సర్వే కార్యక్రమం ఈ నెల 21 నుండి ప్రారంభం కానున్నట్లు ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 20న అనగా నేడు మధ్యాహ్నం 3 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రీ-సర్వేపై అవగాహన మరియు రికార్డుల పరిశీలన జరుగుతుంది. కావున గ్రామ రైతులందరూ తమ వద్ద ఉన్న భూమి రికార్డులతో ఈ సభకు హాజరుకావాలని తహసీల్దార్ కోరారు.

# ఒంటిమిట్టలో దళిత యువకుడిపై దాడి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19:**

గుర్తు తెలియని వ్యక్తులు దాడి జరిగిన ఘటన ఒంటిమిట్టలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక హరిత హోటల్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్లు బాధితుడు అశ్వర్థాన్ ఆరోపించారు. ఎనిమిది మంది కలిసి దారుణంగా కొట్టారన్నాడు. ఇలాంటి ఘటనలు ఒంటిమిట్టలో పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.




# భరోసా నిధులు విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని రైతుభరోసా రెండో విడత నిధులు విడుదలైన వెంటనే వాటిని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతుభరోసాపై ఆదివారం తన నివాసంలో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో సోమవారం సీఎం చేతుల మీదుగా 45,11,947 మంది రైతులకు మొత్తం 36,76,766 ఎకరాల కోసం రూ.2,206.06 కోట్ల విడుదలకు సంబంధించిన సమాచారాన్ని రిజర్వ్‌బ్యాంక్ సహా రాష్ట్రంలోని అన్ని బ్యాంకులకు తెలియజేయాలని సూచించారు. సీఎం నిధులను విడుదల చేయగానే ఆ నిధులు అర్హులైన రైతుల ఖాతాల్లో వెంటనే జమ కావాలన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన 11వ జిల్లా ప్రజానాట్యమండలి మహాసభలు




**జనసముద్రం న్యూస్, ఎంవి పి కాలనీ,విశాఖపట్నం,20ఏప్రిల్,**
ప్రజానాట్యమండలి 11వ జిల్లా మహాసభలు ఎంవిపీ కాలనీ ఎల్ఐసి యూనియన్ భవన్లో ఘనంగా జరిగాయి,,ముందుగా ప్రజానాట్యమండలి పతాకావిష్కరణ జరిగింది,, భీమిలి ప్రజానాట్యమండలి నాయకులు సూర్యనారాయణ పతాకావిష్కరణ చేశారు,,అనంతరం అమరులైన ప్రజానాట్యమండలి కళాకారులకు నివాళులు అర్పించారు,,అనంతరం ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా కార్యదర్శి చంటి గత కాలపు రిపోర్ట్ ను చదివి వినిపించారు,అనంతరం ప్రజానాట్యమండలి గాయాకులు రాష్ట్ర నాయకులు అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,,కార్యదర్శి నివేదిక పై జోన్ల వారిగా గ్రూప్ చర్చలు జరిగాయి,,అనంతరం స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు వై టీ దాస్ సభను ఉద్దేశించి మాట్లాడారు,,ఏదైనా ఉద్యమం ముందుకు సాగాలంటే కళాకారులు పాత్ర చాలా ముఖ్యమని చెప్పారు,,తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగడానికి కారణం కళాకారులేననీ చెప్పారు,,అనంతరం డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అప్పలరాజు సభానువుద్దేశించి మాట్లాడారు,, తనూ పాఠశాల స్థాయిలో ప్రజానాట్యమండలి కళాకారుడున్ని అని చెప్పారు,,సమాజాన్ని చైతన్య పర్చడానికి సమాజాన్ని మార్చడంలో కళాకారుల పాత్ర చాలా ఉంటుందని చెప్పారు,,70,80దశకంలో ఏ కార్యక్రమం జరిగినా ప్రజానాట్యమండలి భాగస్వామ్యం ఎక్కువగా ఉండేదని చెప్పారు,,సీఐటీయూ జాతీయ మహాసభలలో ప్రజానాట్యమండలి ప్రముఖ పాత్ర పోషించింది అని చెప్పారు,,అన్ని జోన్ల నివేదికలను ఆయా జోన్ల ప్రతినిధులు చదివి వినిపించారు,,మౌలాలి, చంటి,గుర్రం రమణ,స్టీల్ ప్లాంట్ సత్యనారాయణ,విజయ,నీలకంఠం,తదితరులు వేదికను అలంకరించారు,సీనియర్ కళాకారులు సీనియర్ నాయకులు తీర్మానాన్ని చదివి వినిపించారు,,తీర్మానాన్ని మొత్తం కళాకారులు ఏకగ్రీవంగా ఆమోదించారు,, అనంతరం ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ప్రముఖ రంగస్థల దర్శకులు ప్రముఖ బాక్సింగ్ కోచ్ మహాసభను ఉద్దేశించి మాట్లాడారు, ,ప్రజానాట్యమండలి కళాకారులు అంటే హిందూ మతోనాదులుకు భయం అని పేర్కొన్నారు,,ప్రజా సమస్యలపై నిత్యం ప్రజానాట్యమండలి కళాకారులు తమ యొక్క కళారూపాల ప్రదర్శనల తో పోరాటం చేస్తున్నారని చెప్పారు,,ప్రజానాట్యమండలి దివంగత నాయకులు సన్యాసిరావు గారి సేవలను కొనియాడారు,,ప్రజాశక్తి పేపర్లో బోల్డ్ సబ్జెక్ట్ ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రజాశక్తి పేపర్ ను చదవడం అలవాటు చేసుకోవాలీ అని చెప్పారు,,అనంతరం దివంగత కళాకారుడు సూర్యనారాయనా సేవలను కొనియాడారు, మొత్తం కార్యక్రమానికి కృష్ణార్జున అధ్యక్షత వహించారు,, దుప్పట్ల రాంబాబు,లెనిన్, స్టాలిన్,రమణి,సీనియర్ నాయకులు వై అప్పారావు,గోపీనాయుడు, కుమారీ, బాలు,గౌరీ, రాము,సురేష్,అభిమన్యు, గణేష్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు,,

# భక్తులతో రద్దీగా మారిన చిన్న వెంకన్న క్షేత్రం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 19 ద్వారక తిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం, అలివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, కళ్యాణ కట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదానం భక్తులతో రద్దీగా మారాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. భక్తుల దాహాన్ని తీర్చడానికి ఇంజనీరింగ్ అధికారులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా కొందరు సిబ్బందికి భుజాన స్ప్రే



పంపు తగిలించుకొని భక్తుల వద్దకి ,క్యూలైన్లో వేచి ఉన్న భక్తుల వద్దకే వెళ్లి మరి మంచినీరు అందిస్తున్నారు. ఇలా అందించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.శ్రీవారి నిత్య కళ్యాణంలో 92 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాల శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్యనిర్వాహణ అధికారి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# డాక్టర్ మాణిక్య కుమారికి ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల "విశిష్ట అధ్యాపక పురస్కారం"

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,20ఏప్రిల్,**
ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, దాని అనుబంధ కళాశాలల సంఘం 18 ఏప్రిల్ 2026న బీచ్ రోడ్‌లోని ఏయూ కన్వెన్షన్ హాల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఛైర్మన్ శ్రీ ఎల్. రత్తయ్య ముఖ్య అతిథిగా, ఏపీ ఉన్నత విద్యాశాఖ ఐఏఎస్ అధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా గౌరవ అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా 306 అనుబంధ కళాశాలల నుండి ఎంపిక చేసిన ప్రముఖ అధ్యాపకులను విశిష్ట అధ్యాపకులుగా గుర్తించి సత్కరించారు. విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఎ) వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కంభం. మాణిక్య కుమారికి విశిష్ట అధ్యాపక పురస్కారం ప్రదానం చేసి సత్కరించారు. ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్ పులిపాటి కింగ్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ మాణిక్య కుమారి 35 సంవత్సరాల బోధన, పరిశోధన మరియు సమాజ సేవ అనుభవంతో కళాశాలలో అత్యంత సీనియర్ అధ్యాపకురాలు. ఆమె గతంలో ఏపీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఎన్ఎస్ఎస్




ప్రోగ్రామ్ అధికారి పురస్కారం, వృక్షశాస్త్రంలో ఆసియా పసిఫిక్ విశిష్ట ఉపాధ్యాయ పురస్కారం, విద్యారంగంలో ఏపీ రాష్ట్ర ప్రముఖ క్రైస్తవ వ్యక్తి పురస్కారం మరియు మరెన్నో పురస్కారాలను అందుకున్నారు. అదే కార్యక్రమంలో, సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ (ఎ) "ఉత్తమ అనుబంధ కళాశాల అవార్డు"ను అందుకుంది. కళాశాల కరస్పాండెంట్ ఠ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఎస్. హేమ ముఖ్య అతిథులు మరియు ఏయూ–వీసీ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ నుండి ఈ అవార్డును అందుకున్నారు. డా. టి. భాస్కర సుధ ఉత్తమ పూర్వ విద్యార్థి అవార్డును అందుకున్నారు మరియు తృతీయ బిఏ సైకాలజీ విద్యార్థిని అల్లు ప్రణతికి ప్రతిభావంతురాలైన విద్యార్థి పతకం మరియు సర్టిఫికెట్ అందజేశారు. కళాశాల ఎన్‌సిసి క్యాడెట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తెల్లవారుజామున కాళిమాత ఆలయం నుండి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు బీచ్ రోడ్డుపై భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థుల సాంస్కృతిక బృందం సమూహ నృత్య ప్రదర్శన ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ డా. కె. సుజాత, డా. మౌసమి శంకర్, శ్రీమతి ప్రత్యూష, ఎన్‌సిసి ఆఫీసర్ శ్రీమతి ప్రుద్వీల, శ్రీమతి మాధురి, శ్రీమతి వీణ, సిస్టర్ డైసీ, సిస్టర్ దీపాలి, సిస్టర్ నాన్సీ మరియు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎయు యొక్క కొన్ని ఉత్తమ అనుబంధ కళాశాలలలో ఒకటిగా కళాశాల సాధించిన విజయాన్ని అధ్యాపకులు, విద్యార్థులు మరియు యాజమాన్యం ఘనంగా జరుపుకున్నారు, అలాగే దాని ఉత్తమ అధ్యాపకులను మరియు విద్యార్థి విజేతలను అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

## 76 ఏళ్ల వయసులోనూ యంగ్ లీడర్ మీ జీవితం ఒక నిఘంటువు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 19,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అసాధారణమైన నాయకత్వం, అద్భుతమైన శక్తిసామర్థ్యాన్ని ప్రశంసిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.100 మెట్లు సునాయాసంగా ఎక్కే శక్తి బస్సు నిచ్చెనను ఎలాంటి సహాయం లేకుండా ఎక్కే ధైర్యం అక్రమ అరెస్టులో 52 రోజులు జైల్లోనూ అచంచల ఆత్మవిశ్వాసం గంటల తరబడి నిలబడి అలుపెరగని ప్రసంగాలు 47 డిగ్రీల ఎండలోనూ నిరంతర ప్రజా సేవ రోజుకు 20 గంటలు, సంవత్సరం మొత్తం సేవే ధ్యేయం తుఫాను సహాయ కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొనడం ఒకే రోజు అన్ని శాఖల సమీక్షలు పూర్తి



చేయడం మైనస్ డిగ్రీల్లోనూ అలసట లేకుండా పని 76 ఏళ్ల ముసలోడు అని తేలికగా మాట్లాడేవాళ్లు ఉండొచ్చు కానీ నాయకత్వం అంటే వయసు కాదు, విజన్ మరియు కట్టుబాటు అని నిరూపించిన మహానేత మీ జీవితం ఒక నిఘంటువు నేర్చుకోవాలనుకునేవారికి ఒక మార్గదర్శి అని కొనియాడారు.

# కదలి రండి కూటమి సైనికులారా! మన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పండగలా చేసుకుందాం. ఎమ్మెల్యే మద్దిపాటి.!

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 19 ద్వారకాతిరుమల.**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా, గోపాలపురం నియోజకవర్గానికి ?10.10 కోట్ల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమం ఏర్పాటు 20న సోమవారం సాయంత్రం 5:30 గంటలకు పోతవరం రామాలయం నుండి శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ వరకు పాదయాత్రగా అనంతరం శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ నందు కేక్ కటింగ్ నిర్వహించబడుతోంది..గోపాలపురం నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకను జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు.



# దేశ రాజకీయాల్లో చంద్రబాబుకు క్లీన్ ఇమేజ్.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమరా...

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19:**
భారతదేశ రాజకీయాల్లో క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడు దార్శనీకుడు, అభివృద్ధికి ఒక ట్రెండ్ సెట్టర్ , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని రాజంపేట నియోజక సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య అన్నారు. చంద్రబాబు జన్మదిన శుభ సందర్భంగా ఆయనకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఒంటిమిట్ట హరిత హోటల్ లో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మీడియా, ప్రతినిధులతో ఆదివారం మాట్లాడారు. ఈ సందర్భంగా భారతదేశ రాజకీయాల్లో ఒక పెను విప్లవం చంద్రబాబు నాయుడు అని , ఆయన చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్క ముఖ్యమంత్రి కి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని



నరసయ్య ప్రశంసించారు. అమలయ్యే వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలు నెరవేర్చి చూపించిన ఘనత ఒక్క టిడిపి అధినేతకే సొంతమని అన్నారు. అమలు కాని వాగ్దానాలు చేసి జగన్మోహన్ రెడ్డి, బొక్క బోర్ల పడ్డార న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో జరుగుతున్న అమలు అవుతున్న అనేక అభివృద్ధి , సంక్షేమ సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక, తప్పుడు ఆరోపణలతో గ్లోబల్ ప్రచారంతో టిడిపి ప్రభుత్వం పై దుమ్మెత్తి పోసే కార్యక్రమంలో విఫలమై వైయస్సార్ పార్టీ ప్రజల్లో అభాసుపాలు కావడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన వలన ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో సూపర్ సోనిక్ జెట్ లా పయనిస్తోందని చంద్రబాబు ప్రభుత్వం మరో పదేళ్లపాటు ఈ రాష్ట్రంలో సుస్థిర పాలన అందించడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని కొమరా వెంకట నరసయ్య మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తాం ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రజలది ఏప్రిల్19**
చింతలపూడి పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని ట్రాక్టర్ మెకానికులు, వెల్డింగ్ వర్కర్స్,ఆటోమొబైల్ వర్కర్స్ ఆదివారం సాయంత్రం చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు, రోడ్డు ప్రక్కన ఆర్ అండ్ బి స్థలాలలో లేదా మున్సిపల్ స్థలాలలో కానీ తాత్కాలికంగా షెడ్లు వేసుకొని దుకాణాలు నిర్వహిస్తున్నామని,ప్రభుత్వ ఆక్రమణలు తొలగించినప్పుడల్లా తాము ఉపాధి కోల్పోతున్నామని శాసనసభ్యులు వారికి విన్నవించారు, ఈ మేరకు ఆటోమొబైల్ వర్కర్స్ అందరూ కలిసి శాసనసభ్యులు వారికి



వినతిపత్రం సమర్పించారు, దాంతో స్పందించిన శాసనసభ్యులు రోషన్ కుమార్ శాశ్వతంగా ఆటోనగర్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ విషయంలో తహసిల్దారును సంప్రదించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో చింతలపూడి మెకానిక్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్ బూత్ బిఎల్ఏ 2 లు నియామకం... పూర్తి... పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ పి ఎల్ ఎ 1 చిటికిన రమేష్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఏప్రియల్ 19,**
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం లోని 284 పోలింగ్ బూత్ లకు బిఎల్ఎ 2 లను నియమించినట్లు నియోజకవర్గం బిఎల్ఎ 1 చిటికిన రమేష్ తెలిపారు, ఈ నెలలో ప్రారంభంగా ఉన్న ఎస్ ఐ ఆర్ ఓటర్ల సమగ్ర సర్వే కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన ఏలూరులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర నాయకులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్



లక్ష్మీప్రసన్న రమేష్ కు నియామక పత్రం అందజేసినట్లు తెలియజేశారు అనంతరం పలు సూచనలు చేసినట్లు తెలిపారు ఈ సమగ్ర సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అందుకు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సహకరించాలని రాష్ట్ర నాయకత్వం సూచించిందని రమేష్ తెలియజేశారు త్వరలోనే ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం వ్యాప్తంగా ఏడు మండలాల కన్వీనర్లకు మరియు బిఎల్ఎ 2 లకు నియామక పత్రాలు అందజేస్తారని రమేష్ తెలియజేశారు నియోజకవర్గ వ్యాప్తంగా బి ఎల్ ఏ 2 ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన ఏడు మండలాల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులకు మరియు సీనియర్ నాయకులకు నియోజకవర్గ కన్వీనర్ కొండపాటి రామకృష్ణ ఇన్చార్జి నివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రమేష్ తెలియజేశారు.


# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన కమిటీకి ఎన్నికైన ఎల్ఐసి జెరిపిటి నరసింహులుకు గణ సన్మానం

**జన సముద్రం న్యూస్ 19 ఏప్రిల్**
ఆమడగూరు మండలం తెలుగుదేశం పార్టీ వడ్డెర సంఘం నాయకులు ఘన సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు
దొనకొండ రమణప్ప మాట్లాడుతూ వడ్డెర్లు రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి వెళ్తున్నారు అలాగే మన పిల్లలు మంచి చదువులు చ దివి ఉన్నతమైన స్థాయికి పంపిస్తే రాజకీయంగానే కాదు ఉద్యోగ పరంగా కూడా మంచి చైతన్యవంతులుఅవుతారని
దొనకొండ రమణప్ప మాట్లాడా రు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం గౌరవ సలహాదారు లు నాగరాజు ఉపాధ్యక్షులు కొంచెం శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు కిష్టప్ప కోశాధికారి పెయింటర్ రాము నాగరాజు సుధాకర హరి సోము అంజి నాగార్జున తదితరులు పాల్గొన్నారు



# నేడు ఒంటిమిట్టలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఈనెల 20సోమవారం ఒంటిమిట్టలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట్ల ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఒంటిమిట్ట రామాలయంలో చంద్రబాబు పేరుతో అర్చన కార్యక్రమం 10 గంటలకు కోదండ రామాలయం వెనుకల కేక్ కట్ చేయడం ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ సౌజన్యంతో శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు





# ప్రత్యేక సెట్‌లో పాట!

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.

# పవన్ కల్యాణ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన చిరంజీవి.. ఆందోళన వద్దు..





తన సోదరుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రముఖ నటుడు చిరంజీవి అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. "కల్యాణ్ బాబుకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం పవన్ ఆరోగ్యం నిలకడగానే ఉంది. బాగా కోలుకుంటున్నాడు. తను సాధారణ స్థితికి వచ్చేందుకు వారం సమయం పడుతుందని వైద్యులు చెప్పారు. పవన్ కోలుకోవాలని ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు" చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు, అల్లు అర్జున్ ఎన్టీఆర్ తదితర సినీ ప్రముఖులు పవన్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

"ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు పూర్తిగా కోలుకోవాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా. ఆయన త్వరలోనే పూర్తి శక్తితో తిరిగి రావాలని కోరుకుంటున్నా" - అల్లు అర్జున్

"ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. పునరుత్తేజం, సంపూర్ణ ఆరోగ్యంతో ఆయన తిరిగి ప్రజా సేవలో నిమగ్నమవుతారని ఆశిస్తున్నా" - ఎన్టీఆర్

"ప్రియమైన మామయ్య మీరు త్వరగా కోలుకోవాలి. ప్రజల ప్రేమాభిమానాలతో పాటు నా ప్రేమ కూడా మీతోనే ఉంటుంది. సర్జరీ విజయవంతమైంది. మీరు అతి త్వరలోనే మళ్లీ ప్రజలకు సేవ చేయడాన్ని నేను చూస్తానని ఆశిస్తున్నా. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండండి" - సాయిదుర్గా తేజ్

"మీరు అతి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. సోదరా" - రైటర్ కోన వెంకట్

శుక్రవారం ఉదయం పాలనా పరమైన అంశాలపై అధికారులతో చర్చిస్తున్న సమయంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పలు వైద్యపరీక్షలు నిర్వహించిన జూబ్లీహిల్స్ అపోలో వైద్యులు.. శనివారం సాయంత్రం శస్త్ర చికిత్స చేశారు. కనీసం పది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. పవన్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఇప్పటికే ఆరా తీశారు. ఫోన్‌లో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# 418 తలుపు తడితే భయం

దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఓ హారర్ సినిమాను నిర్మిస్తోంది. కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్ వీరబత్తిని, హను రెడ్డి, 'పతంగ్' ఫేమ్ ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. శనివారం ఈ మూవీకి '418' అనే టైటిల్‌ను ఫైనల్ చేశారు.'418' అనే నెంబర్ రాసి ఉన్న తలుపు, దానిపై రక్తపు చారికలతో డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది. భయంతో కూడిన గ్రామంలోని మెడికల్ కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సైన్స్, మూఢనమ్మకానికీ అర్థం కాని ఒక సీక్రెట్‌తో, సరికొత్త కథనాలతో గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉండబోతోందని మేకర్స్ తెలియజేశారు. శ్రీ వైష్ణవ, శశాంక్ పాటిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 17 రోజుల్లో రూ.200 కోట్లు..
## రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'




మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం.

**టాప్ చిత్రాల్లో ఒకటిగా..**

'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి.

**తెలుగులోనూ వస్తోంది..**

'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.



# నాకు ఆ అవసరం లేదు..
## వివాదంపై స్పందించిన ప్రకాశ్‌రాజ్

శ్రీరాముడిపై నటుడు ప్రకాశ్‌రాజ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీనిపై ఆయన తాజాగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా మాట్లాడారు. "ఇటీవల నేను ఓ సాహితీ కార్యక్రమంలో ఇచ్చిన ప్రసంగంలోని కొన్ని మాటలను మాత్రమే తీసుకుని కొందరు వక్రీకరించారు. నేనేదో అవతారపురుషుడు శ్రీరాముడి గురించి తప్పుగా మాట్లాడానని, హిందువుల మనోభావాలను గాయపరిచానని అంటున్నారు. అన్ని ధర్మాలను, అందరినీ ప్రేమించే నాకు ఆ అవసరం లేదు. కొందరు రాజకీయ నాయకులు నేను అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక.. హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని పేర్కొన్నారు.

# ఇండియన్ సినీ చరిత్రలో కొత్త రికార్డ్..
## 'పుష్ప2'ని వెనక్కి నెట్టిన 'ధురంధర్ 2'





రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. మేకర్స్ కు కాసుల వర్షం కురిపిస్తోంది . గతంలో ఉన్న రికార్డులను ఒక్కొక్కటి దాటుకుంటూ దూసుకెళ్తోంది. 2026, మార్చి 19న విడుదలైన ఈ చిత్రం, కేవలం వారం రోజుల్లోనే భారతీయ సినిమా చరిత్రలో ఎన్నడూ చూడని రీతిలో ప్రకంపనలు పుట్టిస్తోంది. అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాల్లో మూడో ప్లేస్?కు చేరుకుంది. ఇప్పటివరకు మూడో స్థానంలో ఉన్న పుష్ప 2 రికార్డును బ్రేక్ చేసి ధురంధర్ 2 సత్తా చాటింది.

**పుష్పరాజ్‌ను దాటేసిన ధురంధర్!**

ట్రేడ్ విశ్లేషణల ప్రకారం, 'ధురంధర్2' ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప' రికార్డులను ఇది అధిగమించింది. ఇప్పటివరకు పుష్ప 2 ప్రపంచవ్యాప్తంగా రూ.1742 కోట్ల వసూళ్లను సాధించగా, 'ధురంధర్' 2 లాంగ్ రన్ (31 రోజుల్లోనే)లో రూ.1749 కోట్లు కలెక్ట్ చేసింది. ఈ సందర్భంగా, భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన 3వ అతిపెద్ద మూవీగా అవతరించి హిస్టరీ క్రియేట్ చేసింది. ప్రస్తుతం ధురంధర్ జోరు చూస్తుంటే, రెండవ స్థానంలో ఉన్న బాహుబలి 2 (రూ.1788 కోట్లు)ని బీట్ చేస్తుందనే టాక్. ఇకపోతే టాప్ 1లో దంగల్ (రూ.2,090 కోట్ల) బెంచ్ మార్క్ సెట్ చేసుకుంది.

**ధురంధర్2 స్ట్రీమింగ్ ఎప్పుడు?**

ఐపీఎల్ ముగిసిన తర్వాత, అంటే మే 14న లేదా చివరి వారంలో ఈ చిత్రం జియోహాట్‌స్టార్‌లో సందడి చేయనుంది. క్రికెట్ మేనియా తగ్గగానే సినీ ప్రియులను అలరించేందుకు ఇదే సరైన సమయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్ కు వెళ్తే మరింతమంది ప్రేక్షకులకు చేరువ అయ్యే అవకాశం ఉందని మేకర్స్ తో ఓటీటీ సంస్థ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.



# వేటగాడే వలలో చిక్కితే..!

ప్రియుడు, పులి... వీటిని బంధించాలనుకుంటే వల ఎవరికి వేస్తారు? పులి వల్ల ప్రమాదం కాబట్టి.. మనం దాన్నే బంధించాలనుకుంటాం కదా!. కానీ ఇక్కడ ఓ ముగ్గురు అమ్మాయిలు.. తమ ప్రియుడికే ఉచ్చు బిగిస్తామని అంటున్నారు. మరి పులి కంటే ఆ అబ్బాయి అంత ప్రమాదకరమా? లేక ఆ అమ్మాయిల చేతిలో చిక్కుకుపోయాడా? అనేది తెలుసుకోవాలంటే 'పతి పత్నీ ఔర్ వో దో' సినిమా చూడాల్సిందే. బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానా, సారా అలీఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ.. ఫస్ట్‌లుక్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "వేటగాడే వలలో చిక్కుకుపోయాడు. మే 15న థియేటర్లలోకి రాబోతుందీ చిత్రం. సిద్ధంగా ఉండండి" అనే వ్యాఖ్యను జోడించింది. ఆయుష్మాన్ ఒక వలలో ఉండగా.. అతని పక్కనే ఓ పులి స్వేచ్ఛగా కూర్చొని కనిపిస్తున్న ఈ లుక్ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తుంది. ఇందులో ఆయన ప్రజాపతి పాండే పాత్రలో కనిపించనున్నాడు. భూషణ్ కుమార్ నిర్మిస్తున్నారు.

# 'మైసా' కోసం బ్యాంకాక్‌లో శిక్షణ



'మైసా' సినిమాతో తనలోని యాక్షన్ కోణాన్ని ప్రేక్షకులకు రుచి చూపించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె నటిస్తున్న ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో కేరళలో 16రోజుల పాటు సాగే కీలక యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర పోరాట ఘట్టాల కోసం ప్రత్యేకంగా సన్నద్ధమవుతోంది రష్మిక. దీనిలో భాగంగా ప్రస్తుతం బ్యాంకాక్‌కు వెళ్లి కఠినమైన స్టంట్, కాంబాట్ ట్రైనింగ్ తీసుకుంటోంది. ఈ రోజువారీ శిక్షణ చాలా కఠినంగా సాగుతోందని.. రోజుకు దాదాపు ఎనిమిది గంటల పాటు అడ్వాన్స్‌డ్ స్టంట్స్, హ్యాండ్ టు హ్యాండ్ ఫైట్, హై స్పీడ్ యాక్షన్‌లో ఆమె మెళకువలు నేర్చుకుంటోందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ కథ విన్నప్పుడే రష్మిక ఈ పాత్ర కోసం తనని తాను శారీరకంగా, మానసికంగా పూర్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకుందని.. రా, రియల్‌గా అనిపించే యాక్షన్ పెర్ఫార్మెన్స్‌ను అందివ్వాలనే లక్ష్యంతో ఈ కఠిన శిక్షణ తీసుకుంటోందని.. ఈ సినిమా లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ చిత్రాలకు ఓ కొత్త బెంచ్ మార్క్‌ని సెట్ చేయనుందని తెలిపారు. ఆమె ఈ సినిమాలో శక్తిమంతమైన గోండు గిరిజన అమ్మాయిగా అలరించనుంది.